అద్దాలు అందేనా?

కంటివెలుగులో దూరపుచూపు కళ్లద్దాల పంపిణీలో జాప్యం

- మండలంలో 1,956 మందిని పరీక్షించగా..
- 340 మందికి అద్దాలు అవసరం
- మండలంలో రెండు బృందాలతో శిబిరాలు



తక్కళ్లపెల్లిలో కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేస్తున్న అధికారులు

కథలాపూర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన వస్తున్నప్పటికీ చూపు మందగించిన వారికి కళ్లద్దాలు అందడంలో జాప్యం జరుగుతుండడంతో నిరాశ చెందుతున్నారు. కథలాపూర్ మండలంలో జనవరి 19న కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కాగా... దూరపు చూపు మందగించినవారికి ఇప్పటికీ కళ్లద్దాలు అందించలేదని బాధితులు పేర్కొన్నారు.

మండలంలో రెండు బృందాలతో శిబిరాలు

మండలంలో 19 గ్రామాలుండగా.. కథలాపూర్, అంబారిపేట గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలున్నాయి. కథలాపూర్ పీహెచ్‌సీ పరిధిలో ఒక బృందంతో, అంబారిపేట పీహెచ్‌సీ పరిధిలో మరో బృందంతో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం తక్కళ్లపెల్లి, దుంపేట గ్రామాల్లో కంటివెలుగు శిబిరాలు జరుగుతున్నాయి. తక్కళ్లపెల్లి గ్రామంలో గత నెల 19న శిబిరం ఏర్పాటు చేసి 2,228 మందికి కంటి పరీక్షలు చేయడం లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 1,350 మందికి కంటి పరీక్షలు చేశారు. ఇందులో రీడింగ్ కళ్లద్దాలు 206 మందికి అవసరమని గుర్తించి వెంటనే అందించారు. దూరపు చూపు కళ్లద్దాలు 129 మందికి అవసరం కాగా ఇవ్వలేదని బాధితులు పేర్కొన్నారు. 20 రోజుల తర్వాత ఇస్తామని అధికారులు చెప్తున్నారని బాధితులు వాపోతున్నారు.

కళ్లద్దాల పంపిణీలో జాప్యం..

దుంపేట గ్రామంలో గత నెల 27న కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేయగా 912 మందికి కంటి పరీక్షలు చేయడం లక్ష్యం. ఇప్పటివరకు 606 మందికి కంటి పరీక్షలు చేయగా 211 మందికి దూరపు చూపు కళ్లద్దాలు అవసరమని వైద్యులు గుర్తించారు. శిబిరంలో దూరపు చూపు అద్దాలు లేవని చెప్పడంతో బాధితులు నిరాశ చెందుతున్నారు. కళ్లద్దాల పంపిణీలో జాప్యం జరిగితే మళ్లీ వస్తాయో రావోనని కంటి పరీక్షలు చేయించుకున్నవారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ చూపి దూరపు చూపు అద్దాలు కూడా త్వరగా అందించాలని బాధితులు కోరుతున్నారు.

ఎప్పుడిస్తారో ఏమో



కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న. దూరపు చూపు మందగించిందని వైద్యులు చెప్పిండ్రు. కళ్లద్దాలు ఇవ్వాలని కోరితే లేవని చెప్పిండ్రు. 20 రోజుల తర్వాత ఇస్తామంటున్నారు. ఎప్పుడిస్తారో ఏమో. త్వరగా అద్దాలు ఇవ్వాలని కోరుతున్న.

– బొడ్డు లక్ష్మి, తక్కళ్లపెల్లి

కళ్లద్దాలు లేకుంటే ఎలా?



కంటి పరీక్షలు చేయించుకున్నాక దూరపు చూపు కళ్లద్దాలు లేవంటున్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి కళ్లద్దాలు అవసరం. కంటి వైద్యులు ఊరిలో ఉన్నప్పుడు కళ్లద్దాలు ఇస్తే ఏమైనా సమస్య ఉంటే వెంటనే చెప్పుకోవచ్చు. కనీసం రెండురోజుల వరకు కళ్లద్దాలు అందిస్తే బాగుంటుంది.

– ఆరెటి భాగ్యలక్ష్మి, దుంపేట

బాధితుల ఇంటికే కళ్లద్దాలు

దగ్గర చూపు మందగించినవారికి వెంటనే కళ్లద్దాలు అందిస్తున్నాం. దూరపు చూపు కళ్లద్దాలు అవసరమైన వారికోసం ఆర్డర్ పెడుతున్నాం. వారి వివరాలు సిబ్బంది నమోదు చేసుకుంటారు. 20రోజుల తర్వాత బాధితుల ఇళ్ల వద్దకు సిబ్బంది వెళ్లి కళ్లద్దాలు అందించేలా చర్యలు తీసుకుంటాం.

– శ్రీధర్, జిల్లా వైద్యాధికారి

క్లుప్తంగా

ఉద్యోగ భద్రత కల్పించాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రాయికల్: విద్యావనరుల కేంద్రంలో పనిచేస్తున్న సీఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించాలని శుక్రవారం ఎమ్మెల్సీని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్పీల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, మినిమమ్ టైంస్కేలు అమలు చేయాలని కోరారు.

కంటివెలుగు విజయవంతం చేయాలి



శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీనివాస్

జగిత్యాల: కంటివెలుగు విజయవంతం చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట మల్లిఖార్జున్, రాంకుమార్, జగదీశ్, బండారు నరేందర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులపై దృష్టిసారించాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో గంగాధర్

జగిత్యాలరూరల్: గ్రామాల్లో పారిశుధ్య పనులపై దృష్టిసారించాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలంలోని హస్నాబాద్, తిప్పన్నపేట గ్రామాల్లోని నర్సరీలతో పాటు పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని, అలాగే గ్రామాల్లో డ్రైనేజీల శుభ్రంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో దయాకర్, పంచాయతీ కార్యదర్శులు మహేశ్, ప్రమోద్ పాల్గొన్నారు.

వెంకన్న కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

కోరుట్లరూరల్: మండలంలోని పైడిమడుగు గ్రామంలో గల శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేంకటేశ్వర కల్యాణ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

సీసీరోడ్డు పనులకు భూమిపూజ



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ రేవతి

కథలాపూర్: మండలంలోని కలిగోట గ్రామంలో సీసీరోడ్డు పనులకు ఎంపీపీ జవ్వాజి రేవతి శుక్రవారం భూమిపూజ చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి శివాలయం వరకు సీసీరోడ్డు నిర్మాణానికి ఉపాధిహామీ పథకం నిధులు రూ.8లక్షలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కిరణ్‌రావు, సర్పంచ్ ధరావత్ సరోజ, ఎంపీటీసీ గంగం దేవేంద్ర, డైరెక్టర్ బొమ్మ రాజేశం, రామకృష్ణ, నరేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కొడిమ్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్‌స్కూల్ జూనియర్ కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు కేరింగ్ హ్యాండ్స్ టు గెదర్ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో రూ.15వేల విలువ గల స్టడీ మెటీరియల్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. సంస్థ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజకుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, శ్రీనివాసచారి, కేరింగ్ హ్యాండ్స్ టు గెదర్ ఫౌండేషన్ బాధ్యులు రాజ్‌కుమార్, వినయ్, ఉపాధ్యాయ బృందం మోహన్, శ్రీధర్, జగదీష్, సత్యానందం, రజనీ, స్వప్న పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్ర భవనాలకు నిధులు



యూసుఫ్‌నగర్‌లోని ఆరోగ్య ఉపకేంద్రం

కోరుట్ల: నియోజకవర్గంలోని 36 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల భవన నిర్మాణాలకు రూ.7.20కోట్లు నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఈ ఉపకేంద్రాలు పలు గ్రామాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతుండగా, మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించేందుకు ఇబ్బందిగా మారింది. ఇటీవల కోరుట్ల పర్యటనకు వచ్చిన వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు విన్నవించారు. మంత్రి హరీశ్‌రావు చొరవతో నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే శుక్రవారం తెలిపారు.

మంజూరైన ఉపకేంద్రాలివే..

పట్టణంలోని కోరుట్ల 1, 2, 3 ఉపకేంద్రాలు, మెట్‌పల్లి పట్టణంలోని రేగుంట, ముస్లింపుర, ఇంద్రానగర్, దుబ్బవాడ, అంబేడ్కర్‌నగర్ ఉపకేంద్రాలు, కోరుట్ల మండలంలోని మాదాపూర్, జోగిన్‌పలి, చిన్నమెట్‌పల్లి, అయిలాపూర్1, 2, యూసుఫ్‌నగర్, మోహన్‌రావుపేట, మెట్‌పల్లి మండలంలోని వేంపేట్, మెట్లచిట్టాపూర్, కొండ్రికల్ల, వెల్లుల్ల, జగ్గాసాగర్, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, ఎర్దండి, తిమ్మాపూర్, డబ్బా, గోదూర్, ఇబ్రహీంపట్నం1, 2 ఉపకేంద్రాలకు, మల్లాపూర్ మండలంలోని వేంపల్లి, మల్లాపూర్, రాటఘువపేట, సాతారం, కొత్తదాంరాజ్‌పల్లి, మొగిలిపేట, చిట్టాపూర్, సిర్పూర్ గ్రామాల్లో నూతన ఆరోగ్య ఉపకేంద్రాల భవన నిర్మాణాలకు ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున మంజూరయ్యాయి. నిధులు మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావుకు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

మన ఊరు–మన బడి పనులు వేగవంతం చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సంతోష్

రాయికల్: మండలంలోని కొత్తపేట, మూటపల్లి గ్రామాల్లో చేపడుతున్న మన ఊరు–మన బడి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం అయా గ్రామాల్లోని మన ఊరు–మన బడి పనులను పరిశీలించారు. అనంతరం కొత్తపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు.

ఘనంగా ఆలయాల వార్షికోత్సవం

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప గుట్టపై ఉన్న అయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతి ఆలయాల వార్షిక వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మైసూర్ దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా 19ఏళ్ల క్రితం విగ్రహాల ప్రతిష్టాపన చేశారని ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు త్రిపాఠి శర్మ, గౌతమ్ శర్మ ఉదయం అయ్యప్పస్వామి, సరస్వతి మాత మూల విరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షుడు చిదురాల నారాయణ, ప్రధాన కార్యదర్శి తోట రాజు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

మెట్‌పల్లి: కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆది శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు మండలంలోని జగ్గాసాగర్‌లో శుక్రవారం పర్యటించారు. పార్టీ స్థానిక నాయకులు ఆయనను సన్మానించారు. నాయకులు ఇల్లెందుల రాజు, పిడుగు తిరుపతిరెడ్డి, రవి, బండి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

✦ఘనంగా సాగుతున్న బ్రహ్మోత్సవాలు

పెగడపల్లి: మండలంలోని లింగాపూర్ గ్రామంలో శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులుగా ఘనంగా సాగుతున్నాయి.

✦5 నుంచి నరసింహస్వామి కల్యాణోత్సవం

జగిత్యాలరూరల్: మండలంలోని అనంతారం గ్రామంలోని శ్రీప్రసన్నలక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో 5వ తేదీ నుంచి స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ పురోహితులు మంచె అశోకచార్యులు, హరీశ్‌శర్మ తెలిపారు.

✦మైనార్టీ యూనిట్ల ఎంపికకు ఇంటర్వ్యూ

పెగడపల్లి: మైనార్టీ సంక్షేమశాఖ నుంచి మంజూరైన వివిధ యూనిట్ల లబ్ధిదారుల ఎంపిక కోసం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. మండలానికి మూడు యూనిట్లు మంజూరవ్వగా 32 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా శుక్రవారం జరిగిన ఇంటర్వ్యూకు 28 మంది హాజరైనట్లు ఎంపీడీవో పుల్లయ్య పేర్కొన్నారు. ఎంపీవో మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

✦సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

మల్లాపూర్: వరిసాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి దీపిక సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండిలో రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో వరిపంట పొలాలను ఆమె పరిశీలించారు. ఏఈవో హరీశ్ పాల్గొన్నారు.

✦క్రీడల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం

రాయికల్: క్రీడల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుంది తహసీల్దార్ అనిల్ అన్నారు. రాయికల్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించిన క్రీడాపోటీలను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్, డైరెక్టర్ తిరుపతిరావు పాల్గొన్నారు.

✦విశ్వకర్మ భగవాన్ అవతరణ వేడుకలు

వెల్గటూర్: విశ్వకర్మ భగవాన్ అవతరణ దినోత్సవం శుక్రవారం వెల్గటూర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు సంకోజు తిరుమలాచారి, సంఘం నాయకులు సుద్దాల రమేశ్, సంతోష్, గొల్లపల్లి రవీందర్, తొగిటి ప్రభాకర్, బ్రాహ్మండ్లపల్లి సతీశ్, వడ్కాపురం తిరుపతి, నందయ్య, తిప్పర్తి భూమయ్య పాల్గొన్నారు.

✦బ్రహ్మోత్సవాల్లో అగ్నిప్రతిష్ఠ, హోమం

సారంగాపూర్: బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం అగ్నిప్రతిష్ఠ, హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు పొద్దిపర్తి పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మధుకుమారచార్యులు, ఈవో శ్రీనివాస్, ఆలయ ఈవో శ్రీనివాస్, సిబ్బంది వెంకటేశ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సింగిల్‌విండో చైర్మన్



పుష్పగుచ్ఛం ఇస్తున్న మహిపాల్‌రెడ్డి, నరేశ్

జగిత్యాలరూరల్: జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ యాస్మిన్ బాషాను శుక్రవారం జగిత్యాల సింగిల్‌విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, జైన సింగిల్‌విండో చైర్మన్ సొల్ల నరేశ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

రక్తదానం మహాదానం



రక్తదానం చేస్తున్న ప్రవీణ్

వెల్గటూర్: రక్తదానం మహాదానమని, రక్తదానం చేయడంతో నిండు ప్రాణాన్ని కాపాడగలమని బొల్లి ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు గొల్లపల్లి మండలం ఇబ్రాజీపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి జగిత్యాలలోని ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. రక్తదానం అవసరం ఉన్న పరిస్థితిలో శుక్రవారం స్నేహితుల ద్వారా విషయం తెలుసుకొన్న ప్రవీణ్ రక్తదానం చేశారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కొడిమ్యాల: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నల్లగొండలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నరసింహస్వామి, లక్ష్మీమాత కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ముత్యాల పందిరిలో నరసింహస్వామి లక్ష్మీమాతలకు అర్చకులు కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్–దీవెన దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ మేనేని స్వర్ణలత, సింగిల్‌విండో చైర్మన్ మేనేని రాజానర్సింగ్‌రావు, వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, ఆలయ ఈవో మారుతి, సర్పంచ్ పిల్లి మల్లేశం, ఎంపీటీసీ చీకట్ల సింధుజ, నాయకుడు మహేందర్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నేత్ర వైద్యశిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యుడు

కథలాపూర్: మండలంలోని సిరికొండలో లయన్స్ క్లబ్ కథలాపూర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో 117 మందికి కంటి పరీక్షలు చేశారు. 34 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించినట్లు నిర్వాహకులు తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆర్‌సీ ఉషాకిరణ్, ధనుంజయ్, సర్పంచ్ గాండ్ల వీణ, ఎంపీటీసీ దొప్పల హైమావతి, ఉపసర్పంచ్ కొడిపెల్లి రవీందర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తాళ్లపెల్లి సతీశ్‌గౌడ్, కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, పూండ్ర జనార్దన్‌రెడ్డి, రిక్కల సంజీవ్‌రెడ్డి, మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అల్లె పరమేశ్వర్, ముస్కు శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



భవన ప్రారంభానికి మోక్షమెన్నడు?

సారంగాపూర్: మండలంలోని బట్టపల్లి గ్రామంలో ఐదేళ్ల క్రితం రూ.20లక్షలతో మహిళా సంఘ భవనాన్ని నిర్మించారు. ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ నిధులు విడుదల చేయడంతో రూ.10లక్షలు వెచ్చించి భవనం ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించారు. అన్నివిధాలా పూర్తయిన ఈ భవనంలో మహిళా సంఘాల సభ్యులు తమ సమావేశాలు, ఆర్థిక లావాదేవీలు జరుపుకోవడానికి నిర్మాణం చేసిన దీన్ని వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారిపేరు : మల్లారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో, సారంగాపూర్
ఫోన్ నంబర్ 98491 94556

ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ జన్మదిన వేడుకలు



సంబరాలు చేసుకుంటున్న నాయకులు

మేడిపెల్లి: వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం రోజు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పలువురు రక్తదానం చేశారు. జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్ రావు, ఎంపీటీసీలు మకిలిదాస్, అంకం విజయ, సర్పంచ్‌లు వంగ వెంకటేశం, అభిలాష్, సంపత్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్ మండల కేంద్రంలో..

కథలాపూర్: మండలకేంద్రంతోపాటు భూషణరావుపేటలో వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు పుట్టిన రోజు వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో ముందుకెళ్లాలి



విజేత జట్టుతో డాక్టర్ సంజయ్‌కుమార్

మల్లాపూర్: యువత సన్మార్గంలో ముందుకెళ్లాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. టోర్నీ విజేత ఇబ్రహీంపట్నం టీమ్, రెండోస్థానంలో నిలిచిన కోరుట్ల టీమ్‌కు కప్ ప్రదానం చేశారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన–ఆదిరెడ్డి, వైస్ ఎంపీపీ గౌరు నాగేష్, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి, సీనియర్ నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, క్యాతం జీవన్‌రెడ్డి, సిరిపురం రవీందర్, అల్లూరి ఆదిరెడ్డి, డబ్బ రమేశ్‌రెడ్డి, క్యాతం సురేశ్‌రెడ్డి, బిట్ల నరేశ్, కదుర్క నర్సయ్య, ముద్దం శరత్‌గౌడ్, సతీశ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలుస్తాం..

బీఆర్‌ఎస్ కార్యకర్తకు అండగా నిలుస్తామని పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని చిట్టాపూర్‌లో ఆయన పర్యటించారు. బీఆర్‌ఎస్ కార్యకర్త గోధూర్ శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతడి భార్య లలితకి రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఎంపీటీసీ మైస లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్‌రెడ్డి, రైతుబంధు కమిటీ కన్వీనర్ నూతుల లక్ష్మీనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, కట్కం నర్సారెడ్డి పాల్గొన్నారు.

వెల్గటూర్ స్టేడియం నిర్మాణానికి మార్గం సుగుమం



మైదానం సిద్ధం చేస్తున్న నాయకులు, యువకులు

వెల్గటూర్: మండల కేంద్రంలోని యువకులు, స్థానిక క్రీడాకారులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్టేడియం ఏర్పాటులో ముందడుగు పడింది. మండల కేంద్రంలో క్రీడా మైదానం లేక క్రీడాకారులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా క్రీడాకారుల ఇబ్బందిని గమనించిన స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు ఈ సమస్యను మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించడంతో గతంలో క్రీడా మైదానం కోసం పోలీస్‌స్టేషన్ దగ్గరలో గల కోటిలింగాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి సమీపంలో పరిశీలించిన విశాలమైన ప్రభుత్వ స్థలంలో మైదానం ఏర్పాటు విషయంలో ఉన్న అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో శుక్రవారం వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు, స్థానిక యువకులు కలిసి శ్రమదానం చేశబూరు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండా జగదీశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ రియాజ్, ఏఎంసీ డైరెక్టర్ కనపర్తి సుధాకర్‌రావు, పట్టణ అధ్యక్షుడు రంగు తిరుపతి, నాయకులు పెద్దూరి భరత్ కుమార్, పర్శ కోటయ్య, బందెల నర్సయ్య, ద్యావనపెల్లి రాజయ్య, బండమీది గోపి, పల్లెర్ల సతీశ్, తొగిటి ప్రభాకర్, కాంపెల్లి సాయి, దేవేందర్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపులు తనిఖీ

కథలాపూర్: మండలంలోని సిరికొండలో ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి యోగితా శుక్రవారం తనిఖీ చేశారు. షాపుల్లో నిల్వ ఉన్న ఎరువులను, విత్తనాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుల నివారణ మందులు కొనుగోలు చేస్తే వారికి రశీదులు ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు.

యువకుడికి సన్మానం

వెల్గటూర్: ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన మంతెన సత్తెమ్మ–రాయమల్లు దంపతుల కుమారుడు మంతెన హృతిక్ రోషన్ ఇటీవల జరిగిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఇండియన్ ఆర్మీలో అగ్నిపథ్ కొలువు సాధించాడు. ఈ సందర్భంగా సర్పంచ్ గెల్లు శేఖర్ ఆ యువకుడిని సన్మానించారు.

ధర్నాతో కాంగ్రెస్‌కు సంబంధం లేదు

పెగడపల్లి: ఏసీడీ బిల్లుల పేరుతో వినియోగదారుల నుంచి ప్రభుత్వం చేస్తున్న అదనపు వసూలుపై గురువారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కొందరు నాయకులు నిర్వహించిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట జరిపిన ధర్నాలో పార్టీకి చెందిన అసలైన నాయకులు గానీ, కార్యకర్తలు గానీ ఎవరూ పాల్గొనలేదని పేర్కొన్నారు. నాయకులు సత్యనారాయణరెడ్డి, భాస్కర్, రాజు, సుధీర్, రవి, రాజేశంగౌడ్ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా: 9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల : రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం : 1800 425 9899